
తెలుగు దినపత్రిక
jayabheridaily.com
ప్రభాత
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 01
సంచిక : 212
పేజీలు : 5
వెల : 4
మల్కాజిగిరి
గురువారం 14-03-2024

KISHAN COMPUTERS
SALES & SERVICE
Computers, Laptop Repair
Mother Board Repair,
Printers Repair,
Catrige Refilling,
New Catriges,
Ink Bottles, Accessories

Near MRO Office, Opp. Shamirpet Lake,
Shamirpet Mandal, Medchal Dist.
Cell: 80994 82143, 99488 05009



## ఇందిరమ్మ ఇళ్లకు నాలుగు దశల్లో ఆర్థికసాయం

జయభేరి, హైదరాబాద్, మార్చి 13:

ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం దూకుడు పెంచింది. అధికారం లోకి వచ్చిన రెండు మూడు నెలల్లోనే పలు కీలక పథకాలు అమలు చేసి.. చెప్పిందే చేస్తాం అని నిరూపించుకుంటున్నారు రేవంత్ రెడ్డి అండ్ టీమ్. ఇప్పటికే ఆరోగ్యశ్రీ పరిమితి రూ.10 లక్షల కు పెంచింది. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించింది. ఇటీవల 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తోంది. రూ.500లకే సిలిండర్ స్కీం ప్రారంభించింది. తాజాగా మార్చి 11న ఇందిరమ్మ ఇళ్ల పథకానికి శ్రీకారం చుట్టింది రేవంత్ సర్కార్. ఈ నేపథ్యంలో ఈ పథకానికి అర్హులు ఎవరు, ఎలా ఎంపిక చేస్తారు అనే గైడ్లైన్స్ను ప్రభుత్వం విడుదల చేసింది. అవేంటో తెలుసుకుందాం. పేదలకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందని రేవంత్ సర్కార్ చెబుతోంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేరుస్తామని ప్రకటించింది. ఈ క్రమంలోనే గ్యారంటీల అమలుపై దృష్టిపెట్టింది. ఇందుకోసం అభయహస్తం పేరుతో అర్హుల నుంచి దరఖాస్తులు స్వీకరించింది. తర్వాత ఒక్కో పథకం అమలుకు శ్రీకారం చుడుతోంది. అభయహస్తం దరఖాస్తుల ఆధారంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తోంది. గృహ జ్యోతి, రూ.500 గ్యాస్ సిలిండర్ పథకానికి ఇలాగే లబ్ధిదారులను ఎంపిక చేసింది. తాజాగా ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రకటించింది. ఇల్లులేని పేదలకు ఇంటి నిర్మాణం కోసం

...మిగతాది 2 లో



## 13 లక్షల కోట్ల ఆవిరి

జయభేరి, ముంబై, మార్చి 13:

స్టాక్ మార్కెట్లో భారీ పతనం చోటు చేసుకుంది. ఇది ప్రారంభమైన వెంటనే, స్టాక్ మార్కెట్ వేగంగా పతనం ప్రారంభమైంది. ఈరోజు సెన్సెక్స్ 1000 పాయింట్లకు పైగా పతనం కాగా, నిఫ్టీ కూడా 350 పాయింట్లు పడిపోయింది. మధ్యాహ్నం 2.30 గంటలకు సెన్సెక్స్ 1,046 పాయింట్ల నష్టంతో 72,621 వద్ద, నిఫ్టీ 388 పాయింట్లు నష్టపోయి 21,947 వద్ద ట్రేడవుతున్నాయి. మార్కెట్లో నెలకొన్న గందరగోళ పరిస్థితుల కారణంగా ఒక్కరోజులో ఇన్వెస్టర్లు రూ.13 లక్షల కోట్లు నష్టపోయారు. స్మాల్ క్యాప్ ఇండెక్స్లో భారీగా అమ్మకాలు జరగడం, అమెరికా ద్రవ్యోల్బణం గణాంకాలు మార్కెట్ క్షీణతకు కారణమని చెబుతున్నారు. ఈ తీవ్రమైన పతనం కారణంగా, మార్కెట్ సెంటిమెంట్ మారిపోయింది. అలాగే పెద్ద కంపెనీల షేర్లలో భారీ అమ్మకాలు జరిగాయి. ఇటీవల, సెబీ చీఫ్ మిడ్క్యాప్, స్మాల్ క్యాప్ స్టాక్లపై ఆందోళన వ్యక్తం చేశారు. వాటిపై సెబీ నిశితంగా నిఘా ఉంచుతోందని ఆయన చెప్పారు. మిడ్క్యాప్, స్మాల్క్యాప్ స్టాక్లలో తారుమారు సంకేతాలు ఉన్నాయి. ఇది మాత్రమే కాదు SME IPO లో కూడా అక్రమాలకు సంబంధించిన సంకేతాలు ఉన్నాయి. ఈ విషయంలో జాగ్రత్తగా ఉండాలని సెబీ చీఫ్ ఇన్వెస్టర్లను కోరారు.

...మిగతాది 2 లో

# కేసీఆర్ అవినీతికి కాళేశ్వరం బలి



జయభేరి, హైదరాబాద్, మార్చి 13

ఒక పన్ను పాడైతే మిగతా అన్ని పళ్లు పీకేసుకుంటామా? ఎన్నికల్లో ప్రజలు అత్యాశకు పోయారా? ముఖ్యమంత్రి భాషపై కరీంనగర్ సభలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన వ్యాఖ్యలు తప్పు'' అని తెలంగాణ పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బుధవారం అన్నారు. కేసీఆర్ చెప్పినట్లుగా పాడైంది పన్ను అయితే బాగుండేదని పొంగులేటి శ్రీనివాస్ అన్నారు. కానీ కేసిఆర్ అవినీతికి బలైంది కాళేశ్వరానికి వెన్నెముకలాంటి మేడిగడ్డ అని అన్నారు. మనిషికి వెన్నెముక ఎంత ముఖ్యమో కాళేశ్వరం ప్రాజెక్టుకు మేడిగడ్డ కూడా అంతే ముఖ్యమని అన్నారు. వెన్నెముక విరిగిపోతే శరీరం ఎలా ఉంటుందో ఇప్పుడు కాళేశ్వరం పరిస్థితి కూడా అలాగే ఉందని పొంగులేటి అన్నారు. ఎత్తిపోతల, తిప్పిపోతల అంటూ కాళేశ్వరం ప్రాజెక్ట్ వెన్నెముక అయిన మేడిగడ్డ బ్యారేజీ మొత్తం 22 పిల్లర్లలో దాదాపు 7 పిల్లర్లు 3 ఫీట్ల మేరకు కుంగిపోయాయని అన్నారు. ఈ విషయాన్ని ఎన్ఎస్డీఏ, కేంద్ర ప్రభుత్వ జల వనరుల నిపుణులు, మన ప్రభుత్వ నిపుణులు, రిటైర్డ్ ఇంజనీరింగ్ అధికారులు, మేధావులు, రైతు సంఘాల నేతలు, ప్రజా ప్రతినిధులు, వివిధ పత్రికల ఎడిటర్లు, జర్నలిస్ట్ లు ఇలా ప్రజలు అందరూ ఏకరువు పెడుతున్నారని అన్నారు. అపర మేధావి కేసీఆర్ సమస్యను చిన్నదిగా చూపించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.ప్రజలు అత్యాశకు పోయారని ప్రజా తీర్పును కేసీఆర్ చులకన చేస్తున్నారని, తనకు ఓటు వేసినంత కాలం ప్రజలు మంచివారు, వ్యతిరేకంగా ఓటు వేస్తే మాత్రం ప్రజలకు తెలివి లేదు మూర్ఖులు అన్నట్లుగా కేసిఆర్ మాట్లాడుతున్నారని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజా తీర్పును ఆమోదిస్తున్నామని ఈరోజు వరకు కేసీఆర్ నోటినుండి వెలువడిందా? ప్రజా తీర్పును ప్రశ్నించేలా కేసీఆర్ మాట్లాడడం ఎంత వరకు సమంజసం ? కాంగ్రెస్ పార్టీ మానిఫెస్టోను




## టీఎస్ టీజీగా మారుస్తూ గెజిట్ నోటిఫికేషన్

జయభేరి, హైదరాబాద్, మార్చి 13:

వాహనాల రిజిస్ట్రేషన్ ప్లేట్ లపై తెలంగాణ ప్రభుత్వం తన పంతం నెగ్గించుకుంది. రాష్ట్ర వాహనాల రిజిస్ట్రేషన్ ప్లేట్లను టీఎస్ నుండి టీజీ కి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ మేరకు కేంద్ర ఉపరితల రవాణా శాఖ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ విషయాన్ని ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి డా.మల్లు రవి కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది.తెలంగాణలో ఏర్పాటైన ప్రభుత్వం TS పేరును TGగా మార్చాలని నిర్ణయించడం తెలిసిందే. గత కేబినెట్ భేటీలో తెలంగాణ స్టేట్ బదులుగా తెలంగాణ గవర్నమెంట్ అని మార్చాలని నిర్ణయించారు సీఎం రేవంత్ రెడ్డి. దీంతో టీఎస్ అని ఉన్న వాహనాలు, ఇతర సంస్థల పేర్లు టీజీ అని మారుస్తారా అనే సందేహాలు వ్యక్తమయ్యాయి. ప్రస్తుతం

...మిగతాది 2 లో



## సెప్టెంబరు 17న విమోచన దినోత్సవం

- హైదరాబాద్ విమోచన దినోత్సవంపై కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం

జయభేరి, న్యూఢిల్లీ, మార్చి 13:

హైదరాబాద్ విమోచన దినోత్సవంపై కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇక నుంచి ప్రతి సంవత్సరం సెప్టెంబరు 17న హైదరాబాద్ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించింది. ఈ మేరకు కేంద్ర హోంశాఖ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది."1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన 13 నెలల తర్వాత వరకు హైదరాబాద్ ప్రాంతం నిజాం పాలనలో ఉంది. ఆపరేషన్ పోలో పేరుతో నిర్వహించిన పోలీసు చర్యతో 1948 సెప్టెంబరు 17న ఈ ప్రాంతం నిజాం పాలన నుంచి విముక్తి పొందింది. సెప్టెంబరు 17న హైదరాబాద్ విమోచన దినోత్సవాన్ని నిర్వహించాలని ఈ ప్రాంత ప్రజలు డిమాండ్ చేస్తూ వస్తున్నారు. హైదరాబాద్ విముక్తి కోసం ప్రాణత్యాగం చేసిన వారికి గుర్తుగా, నేటి యువతలో దేశభక్తి నింపడానికి భారత ప్రభుత్వం ఏటా సెప్టెంబరు 17ను హైదరాబాద్ విమోచన(లిబరేషన్) దినోత్సవంగా నిర్వహించాలని

...మిగతాది 2 లో



## జాగృతిపైనే కవిత దృష్టి...


జయభేరి, హైదరాబాద్, మార్చి 13 :

తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కుమార్తె, ఎమ్మెల్సీ కవిత పార్లమెంటు ఎన్నికల బరిలో ఉండటం లేదని స్పష్టమయింది. నిజామాబాద్ నుంచి గతంలో గెలిచిన కవిత.. ఓ సారి ఓడిపోయారు. ఈ సారి అక్కడే పోటీ చేసేందుకు గతంలో సన్నాహాలు చేశారు. కానీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత ఒక్క సారిగా వెనుకడుగు వేశారు. పోటీ గురించి మాట్లాడటం లేదు. అంతే కాదు నిజామాబాద్ బీఆర్ఎస్ వ్యవహారాలు కూడా చూసుకోవడంలేదు. పూర్తిగా తన తెలంగాణ జాగృతి సంస్థ బలోపేతంపైనే దృష్టి పెట్టారు. తాను చేసే కార్యక్రమాలు పూర్తిగా జాగృతి పేరు మీదనే నిర్వహిస్తున్నారు.లోక్ సభ ఎన్నికలకు సంబంధించి పార్టీ అధినేత నిర్వహించిన కీలక సమావేశాల్లో సైతం

...మిగతాది 2 లో

## అమెరికా సైన్యాన్ని పంపితే అణుయుద్ధం తప్పదు

- పశ్చిమ దేశాలను హెచ్చరించిన రష్యా అధ్యక్షుడు పుతిన్



జయభేరి, మాస్కో మార్చ్ 13:

ఉక్రెయిన్కు మద్దతుగా అమెరికా సైన్యాన్ని పంపితే అణుయుద్ధం తప్పదని రష్యా అధ్యక్షుడు పుతిన్ పశ్చిమ దేశాలను హెచ్చరించారు. మార్చి 1517 మధ్య రష్యా అధ్యక్ష ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో బుధవారం ఆయన స్థానిక మీడియాతో మాట్లాడారు. అకారణంగా ఉక్రెయిన్పై అణ్వాయుధాలు ఉపయోగించాల్సిన అవసరం రష్యాకు లేదని స్పష్టం చేశారు. " సాంకేతికంగా అణు యుద్ధానికి రష్యా సిద్ధంగా ఉంది. కానీ అందుకు తొందరపడడం లేదు. మాకు కొన్ని విధి విధానాలున్నాయి. ఈ విషయం అమెరికాకు తెలుసు.ఒక వేళ ఉక్రెయిన్కు మద్దతుగా సైన్యాన్ని పంపితే యుద్ధంలో ఆ దేశం నేరుగా జోక్యం చేసుకున్నట్టే. దానికి తప్పకుండా బదులిస్తాం. రష్యాఅమెరికా మధ్య సంబంధాలను వ్యూహాత్మక చర్చలు జరిపేందుకు చాలా మంది నిపుణులు ఉన్నారు' అని పుతిన్ వ్యాఖ్యానించారు. ఉక్రెయిన్తో చర్చలు జరిపేందుకు రష్యా సుముఖంగా ఉందని ఒక ప్రశ్నకు సమాధానం చెప్పారు. అయితే ఆ చర్చలు వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా జరగాలన్నారు. ఒకవేళ అమెరికా అణు పరీక్షలు చేపడితే , రష్యా కూడా వాటిని పరీక్షిస్తుందని పుతిన్ తెలిపారు. ఉక్రెయిన్తో యుద్ధం ప్రారంభమైన తరువాత జరుగుతున్న ఎన్నికలు కావడంతో పుతిన్ విజయంపై ప్రపంచ వ్యాప్తంగా పలు దేశాలు ఆసక్తిగా ఉన్నాయి.



## భూ బకాసురుల చేతిలో మునగనూరు

- నిండా ముంచిన నయా వంచకులు
- దొంగ డాక్యుమెంట్స్ తో అధికారికంగా పొందుకునేందుకు చేయని ప్రయత్నాలు లేవు
- సర్వేనెంబర్ 90 పి.ని ఆక్రమించిన ప్రైవేటు వ్యక్తులు
- భూకబ్జాదారులకు.. వత్తాసు పలుకుతున్న అధికారులు.. అధికారుల మౌనం.. లంచాల సంచులు
- లిఖితపూర్వక ఫిర్యాదులు.. ఇచ్చిన పట్టించుకోరు
- చోద్యం చూస్తున్న అధికారులు

జయభేరి, హైదరాబాద్, మార్చ్ 13:

భూ ఆక్రమణలే ధ్యేయంగా కొందరు ప్రైవేటు వ్యక్తులు రాజ్యమేలుతున్నారు. ఇంత జరుగుతున్న పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. బాధ్యతాయుతమైన ఉద్యోగం చేస్తూ బాధ్యత రహితమైన పనులకు పూనుకున్న, ప్రభుత్వ అధికారుల పని తీరు చూస్తే స్థానికులను కలవర పెడుతుంది. మరి ఇంత

...మిగతాది 2 లో



## ఢిల్లీ మెట్రో విస్తరణకు కేంద్ర కేబినెట్ ఆమోదం


జయభేరి, న్యూఢిల్లీ, మార్చి 13:

కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. ఢిల్లీ మెట్రో విస్తరణకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. రెండు కొత్త మెట్రో కారిడార్లకు ఆమోదం తెలిపినట్టు కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్ వెల్లడించారు. ఇందుకోసం కేంద్రం రూ. 8400 కోట్లు కేటాయించనున్నట్టు తెలిపారు. లజ్పత్ నగర్ నుంచి సాకేత్ G బ్లాక్ వరకూ మొత్తం 8.4 కిలోమీటర్ల మేర ఈ కారిడార్లను నిర్మించనున్నట్టు స్పష్టం చేశారు. ఈ కారిడార్లలో మొత్తం 8 స్టేషన్లుంటాయని వివరించారు. "కేంద్ర కేబినెట్ సమావేశంలో కీలక నిర్ణయం తీసుకున్నాం. కొత్తగా రెండు మెట్రో కారిడార్ల నిర్మాణానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇందుకోసం ప్రభుత్వం రూ.8,400 కోట్లు కేటాయిస్తాం. లజ్పత్ నగర్ నుంచి సాకేత్ G బ్లాక్ వరకూ 8.4 కిలోమీటర్ల మేర ఓ కారిడార్ నిర్మించనున్నాం. ఈ కారిడార్లో 8 స్టేషన్లుంటాయి. ఇక రెండో కారిడార్ ఇందర్లోక్ నుంచి ఇంద్రప్రస్థ వరకూ 12.4 కిలోమీటర్ల మేర మెట్రో లైన్ నిర్మాణం చేపట్టనున్నాం. 2029 మార్చి నాటికి ఈ కారిడార్ల నిర్మాణం పూర్తవుతుంది.

# గ్రామ పంచాయతీ కార్మికులకు బకాయి వేతనాలు తక్షణమే చెల్లించాలి

- సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎన్. రాజు
- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు వినతిపత్రం అందజేత

**జయభేరి, మార్చి 14:**



ఫరూక్ నగర్ మండలంలోని గ్రామ పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేసి వేతనాలు పెంచాలని, కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని, మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని, పిఎఫ్, ఈఎస్ఐ, పమాద బీమా, ఇన్సూరెన్స్ తదితర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కలిసి సమస్యను విన్నవించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎన్. రాజు మాట్లాడుతూ గ్రామాలలో పారిశుద్ధ్యం, మంచినీటి సరఫరా, వీధి లైట్స్, డంపింగ్ యార్డ్స్, హరితహారం, పల్లె పకృతి వనాలు, వైకుంఠ ధామాలు తదితర పనుల్లో నిత్యం శ్రమిస్తూ గ్రామీణ ప్రాంతాలలో ఎలాంటి అంటువ్యాధులు, అనారోగ్యాలు రాకుండా ప్రజలకు సేవలందిస్తున్నారు. వీరిలో అత్యధికులు దళితులు, బలహీన వర్గాలకు చెందిన పేద కార్మికులు. అటువంటి కార్మికులకు రాష్ట్రవ్యాప్తంగా 32 జిల్లాల్లో గత 6నుండి 7 నెలలుగా వేతనాలు చెల్లించడం లేదని రాష్ట్ర ప్రభుత్వం వీరికి నెలకు రూ.8,500ల వేతనాన్ని ఒక కార్మికుడికి చెల్లిస్తున్నది. ఈ వేతనంలో గ్రామ పంచాయతీలలో ప్రజల అవసరాల మేరకు అదనంగా కార్మికులను నియమించి పాత కార్మికుల జీతాలను అదనపు కార్మికులకు కలిపి పంచి ఇవ్వడంతో నెలకు రూ.3,500ల నుండి రూ.4,000లు మాత్రమే ఒక కార్మికునికి నెల వేతనం వస్తున్నది. చాలిచాలని వేతనాలతో అప్పులు చేసుకుని బతకాల్సిన పరిస్థితి రాష్ట్రంలో గ్రామ పంచాయతీ సిబ్బందికి ఏర్పడింది. కావున తమరు జోక్యం చేసుకొని తక్షణమే 6, 7 నెలలుగా పెండింగ్లో ఉన్న బకాయి వేతనాలను వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి విడుదల చేయాలని, విధులు నిర్వహిస్తున్న గ్రామ పంచాయతీ కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని, తమ ప్రభుత్వం ఎన్నికల మెనిఫెస్టోలో ప్రకటించిన హామి ప్రకారం గ్రామ పంచాయతీ సిబ్బందినందరిని పర్మినెంట్ చేయాలని, కనీస వేతనాలు అమలు చేయాలని, మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు లాంటి తదితర సమస్యలను గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్ళగలరని తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ & ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటి యు తరఫున తమరికి విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీను నాయక్ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సాయిబాబు గ్రామపంచాయతీ కార్మికులు జంగయ్య మల్లేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి అంటే మాటల్లో కాదు చేతల్లో చేసి చూపిస్తున్నాం..

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**జయభేరి, ఉప్పల్ :**

చిల్కానగర్ డివిజన్లోని ధర్మపురి కాలనీ నుండి సాయిరాం నగర్ కాలనీ ఇరిగేషన్ నాల వరకు 26 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సీవరేజ్ పైప్ లైన్ పనులను ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, బిఆర్ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి ప్రారంభించారు. అనంతరం ధర్మపురి కాలనీలోని సాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ జిఎం సంతోస్, ఏజీఎం రజనీకాంత్ రెడ్డి, మేనేజర్ సత్యనారాయణ, వర్క్ ఇన్స్పెక్టర్ ఉపేందర్, డివిజన్ అధ్యక్షులు పల్లె నర్సింగ్, పల్లె రాజ్ కుమార్ గౌడ్ మాజీ కౌన్సిలర్ ఉప్పల్, బాలు, స్థానిక బిఆర్ఎస్ నాయకులు, సాయి రామ్ నగర్, ధర్మపురి కాలనీ సంక్షేమ సంఘాల, ప్రతినిధులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



ఉప్పల్లో ఘనంగాశ్రీశ్రీశ్రీ భూలక్ష్మి దేవి శ్రీ లక్ష్మీ గణపతి శ్రీ సుబ్రహ్మణ్య ధ్వజ స్తంభ. శిఖర బలిపీఠ గజవాహన యంత్ర విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం. ఉప్పల్ భరత్ నగర్ లోని శ్రీ శ్రీ శ్రీ భూలక్ష్మి దేవి శ్రీ లక్ష్మీ గణపతి, శ్రీ సుబ్రమణ్య, ధ్వజస్తంభ, శిఖర, బలిపీఠ, గజవాహన, యంత్ర విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి ఆశీర్వచనాలు తీర్థ ప్రసాదాలు తీసుకొని శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి వారి దివ్య ఆశీస్సులు అందుకున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి.

**జయభేరి, మేడ్చల్**



## నూతన ఆలయ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు

**జయభేరి, మేడిపల్లి :**

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడిపల్లి శ్రీశ్రీశ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయం నూతన ఆలయ కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారంలో ముఖ్య అతిథులుగా మేయర్ జక్క వెంకట్ రెడ్డి, డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్ పాల్గొని నూతన కమిటీ సభ్యులను సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసారు.

**ఆలయ బోర్డు సభ్యులు:**
చైర్మన్ పన్నాల శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లు నారోజు జంగాచారి, లోడే పవన్ కుమార్ గౌడ్, బార్ల నాగరాజు, ఎర్ర ఐలేష్ యాదవ్, కొల్తూరి కుమార్, ముదిగొండ మహేశ్వరి. అనంతరం వారు మాట్లాడుతూ.. ఆలయ ప్రతిష్టను పెంచడానికి తమ వంతు కృషి చేస్తామని, పారదర్శకంగా పనిచేసి, ప్రతి రూపాయి జమ ఖర్చులు ప్రతి నెల కమిటీ సభ్యులకు, భక్తులకు తెలియజేస్తామని అన్నారు. ఆలయ పరిరక్షణ కోసం అంకితమవుతామని వారు ప్రమాణం చేశారు. నూతన కమిటీ సభ్యులకు ఆలయం బాధ్యతలు అప్పగించారు. ఈ కార్యక్రమం నాయకులు పాశం బుచ్చి యాదవ్, తుంగతుర్తి రవి, వంగేటి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



## బీసీ కార్పోరేషన్ ఏర్పాటు తో ఎంతో లబ్ది

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన మంచినీళ్ల లక్ష్మణ్ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి

**జయభేరి, మార్చి 14 :**

బీసీ కార్పోరేషన్ ఏర్పాటు చేయడం సంతోషించ దగ్గ విషయమని వీ కేర్ ఫర్ యు స్వచ్ఛంద సేవా ట్రస్ట్ అధినేత, తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, మేడ్చల్ జిల్లా మెడికల్ సెల్ కన్వీనర్ డాక్టర్ మంచినీళ్ల లక్ష్మణ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. బీసీ కార్పోరేషన్ ఏర్పాటు తో బీసీ కులస్తులకు ఎంతో లబ్ది చేకూరుస్తుందని, ఈ అవకాశాన్ని బిసిలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటా..

**జయభేరి, కాప్రా :**



మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ లోని ఇంద్ర నగర్ కాలనీలో సుమారు 32 లక్షల అంచనా వ్యయంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు బుధవారం శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, డివిజన్ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అభివృద్ధి విషయంలో అవసరమైన సహకారం అందిస్తూ ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటానని, ఉప్పల్ నియోజకవర్గం యొక్క అభివృద్ధికి పూర్తీ స్థాయిలో కృషి చేస్తానని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే కాలనీవాసుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ మాట్లాడుతూ.. ఎల్లవేళలా డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉంటానని చెప్పారు. డివిజన్ అభివృద్ధి విషయంలో సహకారం అందిస్తున్న ఎమ్మెల్యే కి, డివిజన్ నాయకులకు కార్పొరేటర్ ప్రభుదాస్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ యొక్క అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం దశల వారీగా చేపట్టి పూర్తీ కాలనీలో చేపడతామని అన్నారు. రాబోయే రోజుల్లో కూడా ఇంకా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసుకుంటూ ముందుకు వెళ్తామని అన్నారు. కాలనీ మహిళలు హర్షం వ్యక్తం చేస్తూ, ఎమ్మెల్యే కి, కార్పొరేటర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ వేణుగోపాల్, దుర్గా రెడ్డి, నారం రెడ్డి, ప్రభుల్, విట్టలయ్య గౌడ్, సత్యనారాయణ, పెంటయ్య, కృష్ణమూర్తి, మల్లేష్ గౌడ్, గుమ్మడి జంపాల్ రెడ్డి, ఉల్లెమ్ బాలరాజు, రామకృష్ణ, చంద్రమౌళి, రాజనర్సు, శివ కుమార్, నర్సింహా, సాయి కుమార్, పూస రమేష్, నవీన్ గౌడ్, కుమార్, శశిరాజు, సంజీవ, శివాజీ, శేఖర్ గౌడ్, నిసార్ అహ్మద్ గోరి, కాలనీ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## సమస్యల వలయంలో ఇల్లందు బస్సు డిపో

- ఎన్నికల సమీపిస్తుండడంతో గత ప్రభుత్వం హడావుడిగా మినీ బస్సు డిపో ఏర్పాటు
- సరైన వసతులు లేక డిపో కార్మికులు, ప్రజల ఇక్కట్లు
- సమస్యలు పరిష్కరించాలని స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్యకు టిడిపి విజ్ఞప్తి

**జయభేరి, ఇల్లందు :**




దశాబ్దాల కాలం నుండి నియోజకవర్గమైన ఇల్లందు ఆర్టీసీ డిపో ఏర్పాటు చేయాలని వివిధ రాజకీయ నాయకులు కుల సంఘాలు ప్రజలు ఎన్నో రకాలుగా నిరసనలు ధర్నాలు రాస్తారోకోలు చేసి పోరాడడంతో గత ప్రభుత్వం ఎన్నికల హామీల్లో ఇచ్చిన వాగ్దానం ప్రకారం నాటి ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ బస్ డిపో నిర్మాణానికి మినరల్ ట్రస్ట్ ఫండ్ (డిఎంఎఫ్) దాదాపు మూడు కోట్ల నిధులతో ఆర్టీసీ ప్రాంగణంలో దాదాపు రెండు ఎకరాల విస్తీర్ణంలో ఎన్నికల సమీపిస్తుండడంతో హడావుడిగా సాటిలైట్ బస్సు డిపోను ఏర్పాటు చేశారు. అంతవరకు బాగానే ఉన్నా ప్రస్తుతం ఇల్లందు ఆర్టీసీ డిపోలో సరైన సౌకర్యాలు లేక కార్మికులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రజలు తమ గమ్యానికి చేరుకోవడానికి సమయానికి సరైన బస్సులు లేక ప్రజలు ఇక్కట్లు గురవుతున్నారని టిడిపి ఇల్లందు నియోజకవర్గ ఇన్చార్జ్ ముద్రగడ వంశీ ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త బస్సు ఒకటి లేదాని, బస్ డిపో ఇన్చార్జిగా ఎస్ఓ కానీ ఎమ్మెస్ తో పాటు డ్రైవర్లు కండక్టర్ తో పాటు 100 మంది స్టాఫ్ ఉండాల్సి ఉందన్నారు. కార్మికులకు సైతం భోజనం చేయటానికి డైనింగ్ హాల్ లేదన్నారు. కార్మికులు విశ్రాంతి తీసుకోవడానికి సరైన గదులు లేక ఇబ్బందులకు పడుతున్నారని అన్నారు. బస్టాండ్ చుట్టుపక్కల వైన్స్ ఉండటంతో మందుబాబులు తాగడానికి బస్ డిపో అడ్డగా ఉందని డిపో ప్రాంగణంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో సైతం ప్రస్తుత ఎమ్మెల్యే కోరం కనకయ్య ఎమ్మెల్యే గా ఉన్న సమయంలో బస్టాండ్ ప్రాంగణంలో సిసి రోడ్డు ప్లాట్ ఫామ్ ఏర్పాటు చేయాలని తెలుగుదేశం తరఫున ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చిన సందర్భాలు ఉన్నాయన్నారు. ప్రజలు కార్మికులు ఇబ్బందులకు గురికాకుండా ఇల్లందు ఆర్టీసీ డిపో పూర్తిస్థాయిలో అన్నివసతులు కల్పించే విధంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య చొరవ తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ ఇల్లందు నియోజకవర్గం తరఫున ముద్రగడ వంశీ విన్నవించారు.




## ఎస్బీఐలో గోల్ మాల్.. ఏడున్నర కోట్ల కుంభకోణం

**జయభేరి, సూర్యాపేట:**

భారతీయ స్టేట్ బ్యాంక్ వినియోగదారులకు చాలా నమ్మకమైన బ్యాంకుగా పేరుంది. అయితే కొన్నిచోట్ల బ్యాంకు మేనేజర్లుగా ఉన్నవారు వినియోగదారుల సొమ్మును అడ్డదారుల్లో తీసుకొని షేర్ మార్కెట్లో పెట్టినట్లు ఆరోపణలు ఉన్నాయి. హైదరాబాదులోని రామంతపూర్ లో ఇలా 15 కోట్లు షేర్ మార్కెట్లో పెట్టిన ఉదంతాం బయటికి రాకముందే.. సూర్యాపేటలోనూ గృహ రుణాల పేరుతో ఏడున్నర కోట్ల కుంభకోణం జరిగినట్టు తెలుస్తుంది. దీనిపై పోలీసులు గుట్టు చప్పుడు గాకుండా విచారణ చేశారని సమాచారం. బాధితుల్లో.. ప్రభుత్వ ఉద్యోగులతో పాటు పోలీసులు ఉన్నట్లు సమాచారమ్.

## నూటికి నూరు శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా విద్యార్థులు కృషి చేయాలి

- ఎంపీటీసీ దప్పు సాయిబాబు
- పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష కిట్ లను అందచేసిన షామిర్ పేట మాజీ సర్పంచ్ బత్తుల కిషోర్ యాదవ్



**జయభేరి, మార్చి 14:**

పదవ తరగతి పరీక్షలు ప్రారంభమవుతున్న సందర్భంగా మేడ్చల్ జిల్లా శామిర్ పేట్ లోని జిల్లా పరిషత్ పాఠశాలలో పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు మాజీ సర్పంచ్ బత్తుల కిషోర్ యాదవ్, ఎంపిటిసి దప్పు సాయిబాబా లు కలిసి పరీక్ష ప్యాడ్ లు, పెన్నులు, స్కెల్ లు, పెన్సిలు లను అంద చేశారు. విద్యార్థులు పరీక్షలు అంటే భయపడవద్దని ఈ సందర్భంగా ఆయన సూచించారు. అదే విధంగా ఈ సారి 10వ తరగతి లో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా కృషి చేయాలని వారు కోరారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆనంద్ గౌడ్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## 24 గంటల ఉచిత కరెంట్ పర్యవేక్షించిన



**జయభేరి, మార్చి 14:**

రైతులకు ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తున్న 24 గంటల విద్యుత్తు సరఫరా పై బుధవారం ఎస్ ఈ శ్రీరామ్ మోహన్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఉమ్మడి శామిర్ పేట్ మండలంలోని కేశవరం, నాగిశెట్టిపల్లి, లింగాపూర్ తండా, శామిర్ పేట్ లో రైతుల పొలాలను సందర్శించారు. రైతులతో ముఖాముఖి మాట్లాడారు. రైతులకు సరఫరా అవుతున్న 24 గంటల కరెంట్ పై రైతులను అడిగి తెలుసుకున్నారు. తమకు పంటలు సాగు చేసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం నిరంతరంగా విద్యుత్ సరఫరా చేస్తున్నారని రైతులు ఎస్ ఈ శ్రీరామ్ మోహన్ కు తెలిపారు. అలాగే గృహ జ్యోతి పథకానికి సంబంధించిన విషయాలను విద్యుత్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏడి రమణా రెడ్డి, అలియాబాద్ ఏ ఈ శ్రీనివాస్ గౌడ్, లైన్మెన్ ప్రకాష్. రైతులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు సమస్యల పరిష్కారమే ఐ.ఎఫ్.డబ్ల్యూజే ప్రధాన ధ్యేయం

- జాతీయ అధ్యక్షులు మల్లిఖార్జునయ్య
- 1951నుండీ దేశంలో పని చేస్తున్న ఏకైక యూనియన్
- ప్రభుత్వాలు ఏవి ఉన్నా జర్నలిస్టుల హక్కులకై పోరాటాలు తప్పవు
- జాతీయ నాయకుల ఆధ్వర్యంలో టీజేయు 2024 డైరీ ఆవిష్కరణ
- యూనియన్ విస్తరణకు కలిసికట్టుగా పనిచేద్దాం

**కామారెడ్డి జిల్లా బ్యూరో, మార్చ్ 13 :**

ఆంధ్ర ప్రదేశ్ ఏలూరు జిల్లా ద్వారకాతిరుమల (చిన్న తిరుపతి) లో జరిగిన 133వ వర్కింగ్ కమిటీ సమావేశంలో జాతీయ అధ్యక్షులు మల్లికార్జునయ్య సెక్రెటరీ జనరల్ పరమానందం పాండే లు మాట్లాడుతూ.. ఐ.ఎఫ్.డబ్ల్యూ.జే దేశవ్యాప్తంగా బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. జర్నలిస్టుల హక్కుల లక్ష్యమే ధ్యేయంగా పనిచేస్తూన్న యూనియన్ ను బలహీన పరచాలని కొన్ని శక్తులు పనిచేస్తున్నాయని అంతకు రెండింతల శక్తితో దేశంలో బలంగా పనిచేస్తున్న యూనియన్ మనదే అన్నారు. 1951 నుండి జర్నలిస్టుల హక్కులకై పోరాటం చేస్తున్న ఏకైక సంఘం దేశంలో మరొకటి లేదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రభుత్వాలు ఏవి ఉన్నా జర్నలిస్టుల హక్కుల కోసం పోరాటం చేసే పోరాట ప్రతిమ ఉన్న ఐ.ఎఫ్.డబ్ల్యూ.జే మరింత బలంగా కావాలని ఆకాంక్షించారు. దేశంలోనే కాకుండా ప్రపంచంలో మరిన్ని దేశాలతో సత్సంబంధాలు కలిగి పనిచేస్తున్న యూనియన్ మనదే అన్నారు. యూనియన్ బలోపేతం కోసం కష్టపడుతున్న ఐ.ఎఫ్.డబ్ల్యూ.జే జాతీయ ఉపాధ్యక్షులు పెద్దపురం నరసింహను ఈ సందర్భంగా కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ లో యూనియన్ ఉనికి కోసం కృషిచేసిన జర్నలిస్టు వలి కి శుభాకాంక్షలు తెలిపారు. వివిధ రాష్ట్రాల్లో బలోపితం కోసం పనిచేస్తున్న ఐ.ఎఫ్.డబ్ల్యూ.జే సీనియర్ ఉపాధ్యక్షులు హేమంత్ తివారి శ్రమ ఊరికే పోదన్నారు. సమావేశ విజయానికి పనిచేసిన తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాద్ రావు ను అభినందిస్తూ దేశవ్యాప్తంగా జర్నలిస్టులు చేసే నిరసన కార్యక్రమాల్లో పాల్గొని హక్కులను సాధించుకోవాలని దిశా నిర్దేశం చేశారు. వివిధ రాష్ట్రాల్లో జర్నలిస్టు యూనియన్ బలోపితం చేయడమే లక్ష్యంతో ముందుకు పోయి హక్కులను సాధించుకోవాలని అన్నారు. 2024 డైరీ ఆవిష్కరణ జాతీయ అధ్యక్షులు మల్లికార్జునయ్య సెక్రెటరీ జనరల్ పరమానంద్ పాండే జాతీయ నాయకుల మధ్యలో ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని ఇన్ని రోజులు ఆ వేడుక కోసం వేచి చూశామనీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాద్ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎఫ్.డబ్ల్యూ.జే సెక్రెటరీ భరత్ కుమార్ శర్మ, తెలంగాణ జర్నలిస్ట్ ఇండియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బింగి స్వామి, రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజమౌళి గౌడ్, రాష్ట్ర కార్యదర్శి దశరథ్, రాష్ట్ర సహాయ కార్యదర్శి బాపు రావు, నాయకులు సాయి శరత్ ప్రసాద్, కర్ణాటక, ఉత్తరప్రదేశ్, అస్సాం, ఒరిస్సా, ఢిల్లీ తదితర రాష్ట్రల జర్నలిస్ట్స్ లు పాల్గొన్నారు.








## మోదీ రోడ్ షో ను విజయవంతం చేయాలి

**జయభేరి, మేడ్చల్ :**

కేంద్రంలో బీజేపీ మరోసారి అధికారంలోకి వచ్చి హ్యాట్రిక్ కొట్టడం ఖాయమని గుండ్లపోచంపల్లి మున్సిపల్ బీజేపి అధ్యక్షుడు ఉషిగారి శ్రీనివాస్ ముదిరాజ్ ధీమా వ్యక్తం చేశారు. ఈనెల 15వ తేదీన మల్కాజిగిరి పార్లమెంట్ సెగ్మెంట్ లో నిర్వహించనున్న ప్రధాని నరేంద్ర మోడీ రోడ్ షో ను విజయవంతం చేయాలని సూచిస్తూ బుధవారం గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీకి సంబంధించిన 17 మంది బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్రాల ఇంచార్జి లతో సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉషిగారి శ్రీనివాస్ మాట్లాడుతూ.. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా బీజేపీ మెజారిటీ సీట్లు కచ్చితంగా గెలుస్తుందన్నారు. భారతదేశ ప్రజలు మోదీ వైపే చూస్తున్నారని ఈ ఎన్నికల్లో ప్రజలు బీజేపీ కి మద్దతుగా ఉండలని శ్రీనివాస్ కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రవీందర్ గౌడ్, మధుసూదన్ రెడ్డి, కిషన్, మలిగే అశోక్, కృష్ణా, శ్రీధర్, నవీన్, చింత నర్సింగ్, నరేష్, మహేష్, రాజు, అరుణ్, డేనియల్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా వార్షిక పరీక్షలు నిర్వహించాలని

- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



**జయభేరి, కామారెడ్డి జిల్లా బ్యూరో, మార్చ్ 13 :**

కామారెడ్డి జిల్లా బుధవారం మద్నూర్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కొనసాగుతున్న పరీక్షల నిర్వహణ తీరును, హాజరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేడు 37 కేంద్రాలలో జరిగిన ఇంటర్మీడియట్ రసాయన శాస్త్రం, కామర్స్, ఒకేషనల్ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని అన్నారు. జనరల్ పరీక్షకు 8,347 మంది విద్యార్థులకు గాను 8,021 మంది హాజరు కాగా 326 మంది గైర్ హాజరు అయ్యారని అన్నారు. అదేవిధంగా ఒకేషనల్ పరీక్షకు 1,467 మంది విద్యార్థులకు గాను 1,298 మంది హాజరు కాగా మరో 165 మంది హాజరు కాలేదని కలెక్టర్ తెలిపారు. మిగతా పరీక్షలు సైతం ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా జాగ్రత్తగా నిర్వహించాలని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని ఆయా పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు, నిర్వహకులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి షేక్ సలాం, తహసీల్దార్ ముజీబ్ ఉన్నారు.

## జుక్కల్ కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు



**జయభేరి, కామారెడ్డి జిల్లా బ్యూరో, మార్చ్ 13 :**

ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జుక్కల్ మండలంలోని బిఎస్పీ పార్టీ మరియు బీఆర్ఎస్ పార్టీలకు చెందిన రాజులు సెట్, లాడేగావ్ మాజీ సర్పంచ్ సద్దు పటేల్, చిన్న ఎడిగి మనోహర్ పటేల్, పడంపల్లి మాజీ సర్పంచ్ గంగాధర్, డోన్గావ్ సంతోష అప్ప, వివిధ గ్రామాలకు చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు, యువకులు భారీ సంఖ్యలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేరికల అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కొత్త చేరికల వల్ల నాయకులు, కార్యకర్తలు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు.కష్ట కాలంలో పార్టీ జెండా మోసి తన గెలుపు కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు న్యాయం జరుగుతుందని, అందరికీ తగిన ప్రాధాన్యత ఉంటుందని భరోసా ఇచ్చారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం పని చేయాలనుకునే ప్రతి ఒక్కరినీ కలుపుకుపోయే అవసరం ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, అభివృద్ధిలో అందరినీ భాగస్వామ్యం చేయాలనే ఈ చేరికలను ప్రోత్సాహిస్తున్నామని తెలిపారు. మరి కొద్ది రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా ఖాళీ అవుతుందని అన్నారు. రెండు సార్లు ఎంపీగా పని చేసిన బీ బీ పాటిల్ బీఆర్ఎస్ పార్టీని వీడి బీజేపీ లో చేరడం ఇందుకు నిదర్శనం అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో అందరం సమిష్టిగా పని చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన సురేష్ కుమార్ షెట్కార్ భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## సమాజంలో డ్రైవర్ వృత్తి చాలా కీలకమైనది



**జయభేరి, కామారెడ్డి జిల్లా బ్యూరో, మార్చ్ 13 :**

మద్నూర్ మండల కేంద్రంలోని డ్రైవర్స్ యూనియన్ ఆఫీస్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మీ కాంతారావు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సమాజంలో డ్రైవర్ వృత్తి చాలా కీలకమైందని అన్నారు. డ్రైవర్లు లేకుంటే మొత్తం ప్రపంచమే స్థంభించిపోతుందని తెలిపారు. నిత్యం ఎందరినో తమ గమ్యలకు సురక్షితంగా చేరవేస్తూ, నిత్యావసర సరుకులను, ఇతర వస్తువులను రవాణా చేస్తూ, అత్యవసర సమయాల్లో మీరు అందిస్తున్న సేవలు అభినందనీయం అని కొనియాడారు. కొన్నిసార్లు కొందరి అజాగ్రత్త వల్ల ప్రమాదాలు జరుగుతుంటాయని. అలాంటి వారి వల్ల మొత్తం డ్రైవర్లను నిందించాల్సిన అవసరం లేదని అన్నారు. వాహనాలు నడిపేటప్పుడు తగు జాగ్రత్తలు పాటించి ప్రయాణికులను సురక్షితంగా వారి గమ్యాలకు చేరవేసి మీ వృత్తి ధర్మాన్ని పాటించాలని సూచించారు. ఏ సమస్య వచ్చినా తనను సంప్రదించాలని ఎల్లప్పుడూ తమకు అండగా ఉంటానని డ్రైవర్లకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

## పిట్లంలో కలకలం రేపిన శవాన్ని గుర్తింపు చేసిన ఎస్సై పి నిరీష్

**జయభేరి, కామారెడ్డి జిల్లా బ్యూరో :**

జుక్కల్ నియోజకవర్గం పిట్లం మండలం కరేగాం తండా గ్రామానికి చెందిన నునవత్ కిషన్ తండ్రి బాబ్య నాయక్, నునవత్ కిషన్ వయసు సుమారు 45 కులం ఎస్టీ లంబాడా ఓసీసీ అగ్రికల్చర్ మంగళవారం ఉదయం అందజా 10:00 గంటలకి ఇంట్లో నుండి వెళ్లి తిరిగి రాత్రి అయినా ఇంటికి రాకపోగా బుధవారం ఉదయం అందజా 06:30 గంటల సమయంలో పిట్లం గ్రామ మారేడీ చెరువు కట్టామీద ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు కిషన్ యొక్క గొంతు కోసి చంపి ఆధారాలు లేకుండా చేద్దామని శవాన్ని కాల్చడానికి ప్రయత్నిచ్చినారు. మృత్తుని భార్య మృతుణ్ణి గత 20 సవత్సరాల క్రితం వదిలేసినది మృత్తునికి సంతానం లేదు అని కిషన్ యొక్క తమ్ముడు అయినా శ్రీనివాస్ పిర్యాదు ఇవ్వగ కేసు నమోదుచేసి నేర ధర్యాప్తు చేసినట్లు ఎస్సై పి నీరేష్ తెలిపారు. సంఘటన స్థలానికి డీఎస్పీ టీ. సత్యనారాయణ వచ్చారు.





## ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు

**జయభేరి, కామారెడ్డి జిల్లా బ్యూరో:**

జుక్కల్ నియోజకవర్గం పిట్లం మండలం ఆర్య వైశ్య కార్పొరేషన్ ఏర్పాటుకు రాష్ట్ర క్యాబినేట్ ఆమోదం తెలిపినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పిట్లం మండల ఆర్య వైశ్య పట్టణ అధ్యక్షులు గంగ ప్రవీణ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్య వైశ్య కార్పొరేషన్ ఆర్య వైశ్యుల అభ్యున్నతికి ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. ఆర్య వైశ్యుల చిరకాల కోరిక అయిన ఆర్య వైశ్య కార్పొరేషన్ ఏర్పాటుకు ఆమోదం పొందటం ఎంతో సంతోషంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆర్య వైశ్యులందరం రుణపడి ఉంటామని అన్నారు.

## మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు వెంటనే వేతనాలు మంజూరు చేయాలి

**జయభేరి, కామారెడ్డి జిల్లా బ్యూరో :**

తెలంగాణ మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల వేతనాల ఆలస్యంపై, సదాశివనగర్ మోడల్ స్కూల్ లో ఉపాధ్యాయులు భోజన విరామ సమయంలో తమ నిరసనను వ్యక్తం చేశారు. గత పదేళ్లుగా ఆంగ్లమాధ్యమంలో బోధన చేస్తూ, ఉత్తమ ఫలితాలను సాధిస్తున్నప్పటికీ సకాలంలో వేతనాలు అందుకోలేక పోతున్నామని ఆవేదనను వ్యక్తం చేశారు. నూతన ప్రభుత్వం అధికారంలోకి రావడంతో తమ వేతనాలు సకాలంలో అందుతాయని భావించినప్పటికీ అందడం లేదని బాధను వ్యక్తం చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి, విద్యాశాఖ అధీనంలో ఉన్న జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయుల మాదిరి 10 పద్దు కింద ప్రతీనెల 1వ తేదీన వేతనాలు మంజూరు చేయాలని మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు ప్రభుత్వానికి మనవి చేశారు. అదే విదంగా గత రెండు నెలలుగా తమకు జీతాలు రాలేదని ఎచ్.బి.టి తెలంగాణ ప్రభుత్వ మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు వెంటనే వేతనాలు మంజూరు చేయాలి. తెలంగాణ మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల వేతనాల ఆలస్యంపై, సదాశివనగర్ మోడల్ స్కూల్ లో ఉపాధ్యాయులు భోజన విరామ సమయంలో తమ నిరసనను వ్యక్తం చేశారు. గత పదేళ్లుగా ఆంగ్లమాధ్యమంలో బోధన చేస్తూ, ఉత్తమ ఫలితాలను సాధిస్తున్నప్పటికీ సకాలంలో వేతనాలు అందుకోలేక పోతున్నామని ఆవేదనను వ్యక్తం చేశారు. నూతన ప్రభుత్వం అధికారంలోకి రావడంతో తమ వేతనాలు సకాలంలో అందుతాయని భావించినప్పటికీ అందడం లేదని బాధను వ్యక్తం చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి,విద్యాశాఖ అధీనంలో ఉన్న జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయుల మాదిరి 010 పద్దు కింద ప్రతీనెల 1వ తేదీన వేతనాలు మంజూరు చేయాలని మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు ప్రభుత్వానికి మనవి చేశారు. అదేవిదంగా గత రెండు నెలలుగా తమకు జీతాలు రాలేదని ఎచ్.బి.టి టీచర్లు నిరసన వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు. టీచర్లు నిరసన వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## నలుగురి ఆత్మహత్య కేసు

- ఆరుగురు నిందితుల గుర్తింపు
- నిందితులలో నలుగురు విలేఖరులు

**రాజేంద్రనగర్:**

చేసినతప్పులను కప్పిపుచ్చు కోవడానికి కన్న పేగు బంధాన్ని ఉరితాడుతో ముగించాడో తండ్రి. తండ్రీ, , ముగ్గురు కుమారుల ఆత్మహత్య రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మండలం మోకిల పోలీస్ స్టేషన్ పరిధి టంగుటూరు గ్రామంలో నీరటీ రవీ తన ముగ్గురుకొడుకులకు ఊరి వేసి తాను ఆత్మహత్య చేసుకున్న ఘటనలొ అసలు కారణాలను పోలీసులు వెల్లడించారు. మృతుడి రవి భార్యశ్రీలత ఇచ్చిన కంప్లైంట్ ఆధారంగా దర్యాప్తు చేసిన పోలీసులు నలుగురి మృతికి కారకులైన వారిని గుర్తించారు. వీరిలోఐదుగురు విలేఖరులు కాగా.ఒక హోం గార్డు.ఉన్నరని పోలీసులు తెలిపారు. తిరుపతి రావు, ఆంధ్రజ్యోతి రిపోర్టర్ మంగలి శ్రీనివాస్ , ఈనాడు రిపోర్టర్ కురుమ శ్రీనివాస్, నమస్తే తెలంగాణ రిపోర్టర్ వడ్డే మహేష్, వార్త రిపోర్టర్ సిరిపురం శ్రీనివాస్ రెడ్డి, సాక్షి రిపోర్టర్ సంకే ప్రవీణ్ కుమార్, ఆలూరు రాజు, మనీలా, రామకృష్ణ లనిపోలీసులు తెలిపారు. ఈనాడు శ్రీను నమస్తే, తెలంగాణ మహేష్, ఏబీఎన్ శ్రీను, పరారీలో ఉన్నట్లుగా డిసిపి మీడియా సమావేశంలో వెల్లడించారు. వీరి కోసం టీం లను ఏర్పాటు చేశాంఅన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఏకగ్రీవ ఎన్నికలు

**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ పట్టణం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం లో ఎన్నికలు ఏకగ్రీవం జరిగినవి.. అధ్యక్షులుగా చీదల్ల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు గార్లపాటి దామోదర్, కార్యదర్శి సముద్రాల ప్రభాకర్, సహాయ కార్యదర్శి సముద్రాల సహదేవ్, కోశాధికారి కొత్త సుబ్బారావు, కార్యవర్గ సభ్యులు ఆతుకూరి ఆంజనేయులు కాటన్, బూరుగు రవి కుమార్, గుద్దేటి సత్యనారాయణ, నీల భిక్షమయ్య, సముద్రాల చంద్రశేఖర్, వీరు ఏకగ్రీవంగా ఎన్నిక అయినారు. ఎన్నికల అధికారులుగా తాడిశెట్టి నరసింహ, పంగునూరు లింగయ్య, కొండూరు ఆంజనేయులు నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో ఆలంపల్లి నరసింహ, పానుగంటి మల్లయ్య, పట్టణ ఆర్యవైశ్య సంఘం సభ్యుల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా జరిగినాయి. కొత్తగా ఎన్నికైన ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చీదల్ల వెంకటేశ్వర్లు ప్రతి ఒక్క ఆర్యవైశ్య సంఘం నాయకులకు నాకు ఏకగ్రీవంగా సహకరించిన ఆర్యవైశ్య సంఘ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేసినారు. నేను ఆర్యవైశ్య సంఘం కు నా వంతు సమయమును ఆర్థిక సహాయమును అందిస్తానని తెలియజేసినారు.



## మహిళ హత్యా కేసును ఛేదించిన గుమ్మడిదల పోలీసులు

**సంగారెడ్డి:**

సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం నల్లవల్లి అటవీ ప్రాంతంలో గత అక్టోబర్ 28 న ముడావత్ మంగమ్మను కేతవత్ గోపాల్ హత్యా చేసారు. అడ్డా మీది మహిళలను టార్గెట్ చేసి మాయమాటలు చెప్పి గోపాల్ పలు హత్యలు చేసాడు. మహిళల ఒంటిపై ఉన్న ఆభరణాల కోసం ఇప్పటికే ఐదు హత్య కేసులు నమోదయ్యాయి. నిందితుడిని గుమ్మడిదల పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు.

# ‘అఖండ2’ అప్పుడే మొదలు..?



అగ్ర కథానాయకుడు బాలకృష్ణ వరుస విజయాలతో జోరుమీదున్నారు. అఖండ, వీరసింహా రెడ్డి, భగవంత్ కేసరి చిత్రాలతో హ్యాట్రిక్ కొట్టారు. ప్రస్తుతం ఆయన బాబీ దర్శకత్వంలో తన 109వ చిత్రంలో నటిస్తున్నారు. మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిస్తున్నారు. ఇదిలావుండగా బాలకృష్ణ, బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో వచ్చిన ‘అఖండ’ ఏ స్థాయిలో విజయాన్నందుకుందో తెలిసిందే. బాక్సాఫీస్ వద్ద వందకోట్ల మైలురాయిని దాటిందీ చిత్రం. దీంతో సీక్వెల్ ఎప్పుడు మొదలవుతుందోనని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తాజా సమాచారం ప్రకారం నవంబర్‌లో ‘అఖండ2’ సెట్స్‌పైకి వెళ్లనుందని తెలిసింది. ఈ సినిమాలో బాలీవుడ్ నటుడు బాబీ డియోల్ కూడా కీలక పాత్రలో నటించనున్నారని, పాన్ ఇండియా రిలీజ్‌ను దృష్టిలో పెట్టుకొని ఆయన్ని తీసుకోబోతున్నారని తెలిసింది. మొదటి భాగానికి మించిన సోషియో ఫాంటసీ, యాక్షన్, ఎమోషనల్ అంశాలతో సీక్వెల్‌ను తీర్చిదిద్దేందుకు దర్శకుడు బోయపాటి శ్రీను కసరత్తులు చేస్తున్నారని చెబుతున్నారు. ఈ సీక్వెల్‌కు సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలో వెలువడే అవకాశముందని సమాచారం.



# విశ్వంభరలో త్రిష ద్విపాత్రాభినయం?..

‘పొన్నియన్ సెల్వన్’ చిత్రంతో సెకండ్ ఇన్నింగ్స్‌లో విజయాల బాట పట్టింది సీనియర్ కథానాయిక త్రిష. ఇరవైఏళ్లకుపైగా కెరీర్‌లో కొనసాగుతున్న ఈ అమ్మడు ఇప్పటికీ వన్నె తరగని అందంతో అలరారుతున్నది. ప్రస్తుతం ఈ భామ చేతిలో అరడజనుకుపైగా సినిమాలున్నాయి. అవన్నీ భారీ చిత్రాలే కావడం విశేషం. ఇక తెలుగులో ఈ భామ చిరంజీవి సరసన ‘విశ్వంభర’ చిత్రంలో నటిస్తున్నది. ‘స్టాలిన్’ తర్వాత వీరిద్దరు మరలా జోడీ కట్టడం విశేషం. ఇటీవలే ఈ సినిమా సెట్స్‌లో త్రిష జాయిన్ అయిందని తెలిసింది. ఇదిలా వుండగా ఈ సినిమాలో త్రిష పాత్ర గురించి ఆసక్తికరమైన విషయం బయటికొచ్చింది. సోషియో ఫాంటసీ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమా భిన్న కాల వ్యవధుల్లో సాగుతుందని, ఇందులో త్రిష ద్విపాత్రాభినయంలో కనిపించనుందని అంటున్నారు. కథాగమనంలో ఆమె పాత్ర చాలా కీలకంగా ఉంటుందని, తెలుగులో త్రిషకు పూర్వ వైభవం తీసుకొచ్చే పాత్ర ఇదని చెబుతున్నారు. ప్రస్తుతం త్రిష మలయాళంలో రామ్, ఐడెంటిటీచిత్రాలను చేస్తున్నది. తమిళంలో మణిరత్నంకమల్‌హాసన్ ‘థగ్ లైఫ్’ చిత్రంలో కథానాయికగా నటిస్తున్నది.



# అందుకే అతన్ని ప్రేమించా!

ప్రియుడు మథియాస్ బో గురించి తొలిసారి తన మనసులోని మాటల్ని బయటపెట్టింది అగ్ర కథానాయిక తాప్సీ. డెన్మార్క్ బ్యాడ్మింటన్ ప్లేయర్ అయిన మథియాస్ బోతో ఈ అమ్మడు గత తొమ్మిదేళ్లుగా ప్రేమలో ఉంది. అయితే తన లవ్‌ఎఫైర్‌పై ఈ భామ ఇప్పటివరకు ఎక్కడా స్పందించలేదు. ఈ జంట త్వరలో పెళ్లిపీటలెక్కబోతున్నారని వార్తలొస్తున్నాయి. ఈ నేపథ్యంలో మథియాస్‌బో గురించి ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేసింది తాప్సీ. ‘మథియాస్ పరిచయం కాకముందు నేను కొంతమంది అబ్బాయిలతో స్నేహం చేశాను. కానీ ఎవరి వ్యక్తిత్వం నన్ను ఆకట్టుకోలేదు. పురుషుల్లో నిజాయితీతో పాటు జీవితం పట్ల పరిణతి ఉండాలని క్రమంగా తెలుసుకున్నా. ఈ లక్షణాలు మథియాస్ బోలో పుష్కలంగా ఉన్నాయి. అతను నా జీవితానికి భద్రత కల్పించగలడని మా ప్రయాణంలో అర్థం చేసుకున్నా. గొప్ప వ్యక్తిత్వం కలిగిన అతనితోనే జీవితాన్ని పంచుకోవాలనే నిర్ణయానికొచ్చా’ అని తాప్సీ చెప్పింది. అయితే పెళ్లి వార్తలపై స్పందించడానికి ఈ భామ నిరాకరించింది. సమయం వచ్చినప్పుడు తానే ఈ విషయాన్ని వెల్లడిస్తానని చెప్పుకొచ్చింది.

# బ్యాంకాక్‌లో ‘కుబేర’

ధనుష్, నాగార్జున కథానాయకులుగా శేఖర్ కమ్ముల దర్శకత్వంలో రూపొందిస్తున్న భారీ మల్టీస్టారర్ ‘కుబేర’. ఈ చిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర సినిమాస్, అమిగోస్ క్రియేషన్స్ పతాకాలపై సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్మోహన్ రావు నిర్మిస్తున్నారు. తనదైన శైలిలో సామాజిక అంశాలను స్పృశిస్తూ దర్శకుడు శేఖర్ కమ్ముల ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. మహాశివరాత్రి సందర్భంగా విడుదలైన ధనుష్ ఫస్ట్‌లుక్‌కు మంచి స్పందన లభించింది. ఈ సినిమా తాజా షెడ్యూల్ బ్యాంకాక్‌లో మొదలైంది. ఇందులో నాగార్జునతో పాటు చిత్ర ప్రధాన తారాగణం పాల్గొంటున్నారు. టాకీతో పాటు యాక్షన్ పార్ట్‌ను తెరకెక్కించబోతున్నామని, బ్యాంకాక్‌లో ఇప్పటి వరకు ఎవరూ చూడని సరికొత్త లొకేషన్స్‌లో షూటింగ్ జరుపుతున్నామని చిత్ర బృందం పేర్కొంది. రష్మిక మందన్న కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: నికేత్ బొమ్మి, సంగీతం: దేవిశ్రీప్రసాద్, ప్రొడక్షన్ డిజైన్: రామకృష్ణ సబ్బాని, మోనికా నిగోత్రే, దర్శకత్వం: శేఖర్ కమ్ముల.



Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com